Reg. No. M. 3152.

# జమీన్ రైతు

# "ZAMIN RYOT"

**A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots**

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4 | నెల్లూరు - 16-8-35 - శుక్రవారము | స॥ చందా 4-0-0.
సంచిక 23

## వ్యాఖ్యలు: విమర్శలు

ఎన్నికలు-రంగుపెట్టెలు.

ప్రతి ఎన్నికయందును ఓటర్లు నిర్బంధింపబడుచున్నారని వినుచున్నాము. ఈ నిర్బంధములు జమీందారీలలో ఘోరముగనున్నవి. పోలింగు ఏజంట్లుగనుండువారు ఎస్టేటు తహశీలుదార్లు, రివిన్యూ యిన్స్పెక్టర్లు, జమీందారులు స్వయముగ పోలింగు స్టేషనుల వద్దకు వెళ్లుదురు. ఎస్టేటులలో రైతులకు జాయింటు పట్టాలవల్లనేమి, రేమిషను విషయములలోనేమి, కంచెల వల్లనేమి గల చిక్కులు వర్ణనాతీతము. ఎస్టేటువారి యిష్టప్రకారం ఓటివ్వనివారి బాధలు చెప్పనలవి కాదు.

గ్రామ పంచాయతీల యెన్నికల విషయములలో రామ్నాడు కలెక్టరుగారు, "ఎన్నికలు చేతులెత్తి లెక్కించుటవలన గాక పెద్దపురములందును, తగవుగల గ్రామములందును బాలెటు పేపరు ద్వారా నిర్ణయింపబడునట్లు మార్చవలెనని" సూచన గావించిరి. ఈనిర్బంధాలు పంచాయతీబోర్డులకే గాక ప్రతి యెన్నికలోగలవు. చేతులెత్తుటకు బదులు బాలెట్ పేపరు వుపయోగించిన నిర్బంధములు తొలగజాలవు. చదువువచ్చినవారు కూడ నిశానీదారులవలె నోటితో చెప్ప నిర్బంధింపబడినటుల యెన్నియో నిదర్శనములు గలవు.

రాబోవు యెన్నికలలో వోటింగు హక్కు విశాలపరుపబడియున్నది. నిర్బంధాలు యిప్పుడే చెప్పనలవిగానప్పుడు ముందు యెట్లుండునో చెప్పనవసరము లేదు.

ఓటింగు హక్కు యెక్కువమందికి ప్రభుత్వమువారు ప్రసాదించినందువలన ప్రయోజన మెప్పుడుకల్గునంటె, స్వేచ్ఛగా తమ యిష్టప్రకారం ఓటిచ్చుటకు వసతులు కల్గించబడినపుడే.

గత సూలూరుపేట పంచాయతీ బోర్డు ఎన్నికలలో వెంకటగిరి ఎస్టేటుజవానొకడు ఎస్టేటు దివాను పేష్కారుగారు చెప్పినటుల ఓటివ్వక నోటితో మరొకనికి చెప్పినందుకు మరు క్షణమే వుద్యోగము నుండి తొలగింపబడెను.

కాన రాబోవు యెన్నికలలో రంగుపెట్టెలపద్ధతి తప్పక ప్రవేశపెట్టవలయును లేక పోయిన ప్రజలకిచ్చిన ఓటింగు అధికారము వలన లాభముకన్న, కష్టములు ఎక్కువగ ఓటర్లకు ప్రాప్తించును. ఓటింగు పద్ధతి నిరుపయోగమగును.

తుంగభద్ర ప్రాజెక్టు

శాసనసభలో తుంగభద్ర ప్రాజెక్టు వలన కడపజిల్లాకేమయినా లాభము కలుగునాయను టి. నరసారెడ్డిగారి ప్రశ్నకు రివిన్యూమెంబరుగారు జవాబుచెప్పుచు, తుంగభద్రప్రాజెక్టు ప్రస్తుతము బళ్లారి, కర్నూలు, అనంతపురం జిల్లాలకు మాత్రమే నీటిసాగుకొరకు వుద్దేశింపబడినదనియు, కాని యీప్రాజెక్టు క్రిందికివచ్చు భూమినంతను సర్వేచేయుట పూర్తియైనపిమ్మట నీటి సాగుక్రిందికి తేబడు విస్తీర్ణము నిర్ణయింపబడువరకును యీప్రాజెక్టునుండి కడపజిల్లాకు కలిగెడి లాభముగూర్చి నిశ్చయముగ చెప్పుటకు వీలులేదని తెల్పిరి. కుమారరాజాగారు గత శాసనసభఎన్నికలలో నెల్లూరుకు ప్రాజెక్టును తెచ్చెదమని యెన్నియో వాగ్దానములనుచేసి యుండిరి. తనకు ఓట్లుగైకొనుటయేగాక తనతోడిపెండ్లికొడుకుకు కూడ నిప్పించియుండిరి. రివిన్యూసభ్యుని ప్రకటనవలన నెల్లూరుజిల్లాకు ప్రాజెక్టువలన లాభముండదని స్పష్టమగుచున్నది. ఇందులకు కుమారరాజాగారుగాని, నెల్లూరుమండల యితరసభ్యులుగాని ప్రతిఘటన యేమియుచేసినటుల కాన్పించుటలేదు. రాబోవుఎన్నికలలో ఓటర్లు జాగ్రత్తగనుండి, వీరిసమ్మక-వాగ్దానములకు, ఎన్నికల జిత్తులకు, మాయలకు లోబడక గుణపాఠము చెప్పెదరుగాక.

శాసనసభ 3వ సారి పొడిగింపబడుట.

ఈనెల 10 తేదీన గవర్నరుగారు ప్రసంగించుచు శాసనసభా జీవితము మరొక వత్సరము పొడుగింపబడినదని ప్రకటించుచూ, "నూతనరాజ్యాంగము అమలులోనికి వచ్చుట కింతకాలము పట్టునని మొదట దెలిసియున్నచో, శాసనసభా జీవితమపుడు పొడుగింపబడి యుండెడిదిగాదు" అని నుడివిరి. గత ఎన్నికలు 1930లో జరిగినవి. 2మారులు పొడిగించబడినది. దేశమంతటను జస్టీసుపార్టియందు విశ్వాసము నశించి, ఎన్నికలు జరుపవలయునని ప్రతియేట ఆందోళన గావింపబడుచునే యుండెను. జస్టీసుపార్టి పట్ల ప్రజలకుగల విముఖత గత భారతశాసనసభాఎన్నికలలో బహిర్గత మాయెను. 1936 లోపుగ సంస్కరణములు వచ్చునని యెవ్వరునుతలంచలేదు. ప్రభుత్వమువారు అములులోనికివచ్చునని తలంచుటలో వారి హ్రస్వదృష్టిని తెలుపుచున్నది. ఇంతకును ప్రజాభిప్రాయమును ప్రభుత్వమువారు ఆమోదించక పోయిరని తేలుచున్నది.

జమీందారీలు - పట్టాలు.

కృష్ణాజిల్లాలో గన్నవరం భూమి తనఖా బ్యాంకునకు సెంట్రలు బ్యాంకుచే గ్రాంటుచేయబడిన ఋణములు షుమారు రు 9550 మొత్తము, జమీందారులు పట్టాలు జారీచేయకుండుటచే పంచిపెట్టబడకపోయినవని తెలియుచున్నది. ఈకారణము వల్లనే రు 60,000 లు వరకు ఋణదరఖాస్తులు సదరు బ్యాంకుచే విచారింపబడుటకు వీలులేక పోయినవట. రైత్వారీగ్రామాలలో మెచ్చుట కవిదిని మెరుగని, రైతురక్తాన్నిసహా పీల్చేసే శిస్తులు వసూలుచేసుకొను జమీందారులు మెచ్చుటచూచినను పోలో ఆటలయందును, భోగలాలసమందును, ఎన్నికలందును కాలము వృధాచేయుచు, రైతులవద్దగుంజిన ధనాన్ని ధారబోయుచు తమప్రజల యిబ్బందులను గురించి ఆవంతయైనను విచారించకున్నారు. ప్రభుత్వమువారు జమీందారీరైతుల విషయమున జోక్యముకల్గించుకొనుట తప్పనిసరియగుచున్నది. ఉదాసీనము వహించియున్నచో పరిస్థితులు తీవ్రరూపము దాల్చగలవు.

జిల్లాబోర్డులు: వైటింగు లిస్టులు.

తాలూకా బోర్డులు రద్దు గావింపబడినపుడు వుద్యోగమునుండి తొలగింపబడిన వారినిగురించి వైటింగు లిస్టులు తయారు చేయబడి, జిల్లాబోర్డులందు ఖాళీలు పడినపుడు వారి కివ్వవలయునని వుత్తర్వులు గావించబడి యుండెను. కాని ఆలిస్టుల ప్రకారం వుద్యోగములు యివ్వబడుట లేదు. విశాఖపట్టణము జిల్లాబోర్డు అధ్యక్షుడు క్రొత్త వుద్యోగములలో కొంపరగీ వుద్యోగులనే నియమించుచున్నాడనియు, వైటింగు లిస్టులోనున్న వారికి ఆధిక్యము చూపుటలేదనియు, తాలూకా బోర్డువుద్యోగిగానున్న ఒకడు గౌ॥ ప్రధాన మంత్రిగారికి విన్నపమంపుకొనినటుల తెలియుచున్నది. నెల్లూరు జిల్లా బోర్డు వారు కూడ వైటింగు లిస్టును అనుసరించడం లేదని తెలియుచున్నది. తాలూకా బోర్డులు ఎత్తివేయుటచే కల్గిన ఘోషను, యీచర్యలు యినుమడింప చేయుచున్నవి. ఇంత అక్రమంగా ఎన్నాళ్లు జస్టీసు పార్టీవారు ప్రవర్తించగలమని అనుకొనుచున్నారో కాని తాలూకాబోర్డు గుమాస్తాలఘోష జస్టీసుపార్టీకి కొట్టకపోదు.

మలయాళపత్రికకు ధరావతు

జూలై 1వ తేదీన ప్రచురింపబడిన ఒకపద్యము కొరకై "ప్రభాతం" అను మలయాళ వారపత్రిక ప్రచురణకర్తను రు 2000 లు ప్రభుత్వమువారు ధరావతు కోరిరి.

## —తిక్కన జయంతి—

తిక్కనజయంతి సమయమున పాటూరు ఆదినారాయణయ్యగారిచే చదువబడినది.

ఏ యేటికడమఖ మీఁదేర్చి మెప్పించె
తిగ తిమ్మ కలటులఁ దిక్కయజ్వ
ఏ వాహినీతటి నీడితాగ్రము నెగ్గ
భారతంబు వ్రశంచెఁ బదలరితుఁడు
ఏ ధుని దరినుండి నిక్కపట్టుగ నిష్ట
దైవమ్మలోఁ గయితమ్మపుట్టు
ఏ పుణ్య నది శైవ స్థాపించెనమ్మ సి
ద్ధి ప్రభురాజ్యమ్ముఁ దిక్కమంత్రి
ఆపినాకిని పడికరమైన సింహ
పురి వరమ్మన తెలసిన హరిహరాఖ్య
మవు పరబ్రహ్మమీ ప్రాగ్ర నీవు సమాజ
మునకు దీర్ఘాయువొసంగు సంపూర్ణకరుణ.

సంతతాధ్వరతపస్స్వాధ్యాయ సత్క్రియా
సంతర్పితా మర్త్య సముదయుండు
రాజశేఖర పదాంభోజాత విన్యస్త
ప్రథిత నిర్మలచిత్త బంధురుండు
సకలాగమాంత విద్యాభ్యాస సంపాది
త మహామహత్వ విస్తారయుతుఁడు
ఆంధ్రకవీంద్ర లోకాధార దసమాన
దానశీలా సముద్యత యుతుండు.

సరసకావ్య కళాశిల్ప జన్మభూమి
"యుభయ కవిమిత్ర" "కుండలీంద్రో"
పనామ,
భవ్య సామర్థ్యచిహ్న విభ్రాజి, యాజి
తిక్కనకవి పరమేష్ఠిసన్నిభుఁడు భక్తి.

చివరల్ జిమ్ము నవీన భావకవితా శిల్పమ్ము,
సాహిత్య శా
స్త్ర రహస్యజ్ఞత దిద్దనేర్పుగల ప్రజ్ఞాశాలి, డీ
రామరె
డ్డి రసోదంచిత శబ్దజాల పరిపాటీగ
నేటి విద్వత్సభా
వసుదై వెల్వడఁజేయుఁగా పుతకవిబ్రహ్మ
ప్రభావోన్నతుల్
సరస జలాన్విత హ్రదము చాల్పుల రాపిడి
తేక నిగ్గుల
లతికలభంగి భావములు లాలితరీతి నెసంగి
నూతన
ద్యుతిఁ జెలువారు తావకకృతుల్ చిరకీర్తి
గడించు గాత రా
జితబుధ కోటిమెత సరసీజమిళిందకు
తైకవీశ్వరా॥

---

## ఆమె—నేను

(రామ్)

ప్రకృతి సామ్రాజ్యమున కెల్ల ప్రభుడనగుచు
మరియు కర్షక సార్వభౌముడను నేను
హృదయరాజ్యమున కధినాయకియయి
రాజ్ఞిపదమును గొన్నట్టి గమణియామె॥

ప్రకృతి మాకిచ్చు దివ్యసంపదల నెల్ల
ఒక్కచోఁ జేర్చి యామెకొప్పగింతు
భృత్యులకు నెల్ల పంచిలోనె మిగులు
ఆమెమాకమ్ముదవ భోగ్యమైనయంత॥

లీలగా రస రాజ్యముఁ జేలునట్టి
రమ్యకోకిల వెలుగు కవిరాజు నేను
నవసుధామధురములగు వాకెయికల
రసము లొలికించి పోషించు రాణియామె॥

ఆమె తేనియ యూటల తేటదేర్చి
అంద మొలుకు గీతికలనే నామెకిత్తు
ఆమెకెన్నరీ కంఠాన ప్రేమలొలకసి
మధుర మార్దవ మంజుల మహిమ మెఱయు॥

వలపు తలపుల మనసెల్ల పులకరింప
మధువన ప్రాంగణంబున మసలునాడు
చిలుక పలుకుల కోకిలవలపు బెలుగు
పువ్వు నవ్వుల స్వాగతము లిడునామె॥

ప్రణయ జగముల వలగొన్న భావవీధి
గాలిమేడల గట్టినకతలు మాని
మాయదృష్టబలంబుల మహిమ చేత
నిక్కముగ గట్టిమేడలై నిలచిపోరు॥

♦ ♦ ♦

తన తెలినీటి ముత్తెముల
ధారగ ధారుణి కిచ్చి పేదయై
జనియెఁ బొట్టపాలగు వి
పాదపమోదసుకీర్తి తానమై
తన తను మారిపరక్తములు
ధారుణి కిచ్చి ఫలంబుగాంచిధా
జనులకు పంచి లేమిగొ
సాధు కృషీవల బీద దేహముల్
వనవ వసుంధరారమణి
వాయకృపామృత వృష్టిగాంచుతన్॥

(మధువనం)

---

నెల్లూరు జిల్లా

## రైతు సంఘము

నెల్లూరుజిల్లా రైతుసంఘము ఈ నెల 9 వ తేది శ్రీయుత వెన్నెలకంటి వెంకటసుబ్బారెడ్డిగారి అధ్యక్షతక్రింద సమావేశమై క్రింది తీర్మానములు గావించబడెను.

ప్రస్తుతము జరుగుచుండు రీసెటిల్మెంటు సందర్భములో అవసరమైన విచారణాధికార ములు పొందుటకు ఈసంఘమువారికి అవసర మగు ఖర్చులకు చందాల మూలకముగా ధనమును సేకరించుటకు ఈక్రిందివారిని ఒక ఉపసంఘ ముగా ఏర్పాటు చేయడమైనది.

ఉపసంఘ సభ్యులుగా శ్రీయుతులు కే. వి. రాఘవాచార్యులు బి. ఏ. బి. యల్., బొమ్మా శేషరెడ్డి, గండవరపు హనుమారెడ్డిగార్లను నియ మించిరి.

నెల్లూరుజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీయుత వెన్నెలకంటి రాఘవయ్యగారు జూలై 7-వ తేది 1-వ నెంబరుగల వర్కింగు కమిటీ తీర్మానములను ఆలోచించి నీటిపారుదల సంద ర్భములలో జరుగుచుండు లంచగొండితనమును నివారించు ప్రయత్నములలో వీలైనచోట్ల జిల్లా కాంగ్రెసు సంఘమువారికి సహాయము చేయవల సినదిగా తీర్మానించడమైనది.

కోవూరు తాలూకాలోని కొడవలూరు, అల్లూరు, పెన్నవలలో జరుగుచున్న నీటి ఇబ్బం దుల విషయమై శ్రీయుత వేమూరు లక్ష్మయ్య, బొమ్మా శేషరెడ్డి, అన్నదాత ఆదినారాయణ య్య బి. ఏ., బి. యల్. గార్లు విచారణ జరిపి తగు చర్య పుచ్చుకొనుటకు అధికార మివ్వడ మైనది. (స్వ. వి.)

---

### నూతన రాజప్రతినిధి

లిన్లిత్గో ప్రభువు భారతరాజ ప్రతినిధిగ నియ మింపబడినారు. 1936 వ సంవత్సరము ఏప్రెల్ మాసములో విల్లింగ్డను ప్రభువు పదవినుండి విర మించుకొనిన పిదప లిన్లిత్గో ప్రభువు వారి స్థాన ములో ప్రవేశించెదరు.


## ది స్టార్ ఆఫ్ ఇండియా

### ఇండస్ట్రియల్ అండ్ జనరల్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

8, తంబుచెట్టివీధి, మదరాసు

### అభివృద్ధి

| | |
|---|---|
| చేసినవ్యాపారము | రు. 27,00,000 |
| పూర్తిచేసిన వ్యాపారము ... | ,, 20,00,000 |
| దాదాపు ఆస్తులు ... | ,, 2,00,000 |
| గవర్నమెంటు హామీలపెట్టుబడి | ,, 95,000 |
| చెల్లించిన క్లయిములు (ఇండస్ట్రియల్) స్కీములు. | ,, 2,50,000 |

"కంపెనీ నిర్వహణ చాకచక్యమునకు కంపెనీ వారిని ప్రశంసింపక తప్పదు. ప్రస్తుతపు పాలసీదారులు రాబోవు పాలసీదారులు కంపెనీ పరిస్థితులకు గర్వించవలసిన అవకాశము కలదు" అని ఆక్చ్యుయరీ కె. బి. మాధవగారు ప్రశంసించి యున్నారు.

ధారాళమైన కమీషను వేతనముపై పలుకుబడిగల. ఏజంట్లు కావలెను.

యమ్. యస్. ఆర్. ఎ. గుప్త,
మేనేజింగు ఏజంటు.



## నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకింగు యూనియన్ వారి ప్రకటన.

ఫిక్సెడ్ డిపాజిటు తీసుకొనెదము. సంవత్సరమునకు 100-కి రు 3 లు వడ్డీ ప్రకారము వక సంవత్సరపు డిపాజిట్లే గైకొనెదము. ఇతరవివరములు మాయొద్ద కనుగొనవచ్చును.

కో ఆపరేటివ్ బ్యాంకి కార్యాలయము,
ట్రంకు రోడ్డు, నెల్లూరు.
28—6—35

కె. కృష్ణరావు,
కార్యదర్శి.



పండిత డి. గోపాలాచార్యులువారి

## జీవామృతము

ప్రస్తుత కాలములో అలసటచే ఆరోగ్యము చెడి, కృశించి, పటుత్వముతప్పి, నరముల దుర్బలత్వముచేతను, శిరోభారము, పిత్తవికారముచే బాధపడుచున్నారు. ఈవ్యాధులు శరీరమునందు నాటుకొనుటకు ముందుగనే వాటినిపారద్రోలవలెను. దీనికి జీవామృతమొక్కటే శరణ్యము. అది అతి త్వరితముగ రక్తమును వృద్ధిచేసి, నరములను బలపరచి, నష్టమయిన జవసత్వములను కలుగజేసి, మానసికోల్లాసము కల్గించి, సంపూర్ణారోగ్యవంతులుగ చేయును.

ప్రతిషాపులో దొరకును: పెద్దసీసా రు 3—4—0.
చిన్నసీసా రు 1—12—0.

తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమము
పోస్టుబాక్సు నం 287, మద్రాసు.

## ఒక జమీందారుని నిరంకుశత్వము.

అక్రమముగ జప్తి చేయుట

చిత్తూరు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుచే శిక్షింపబడుట.

చిత్తూరు జిల్లాలో తప్పునకు 15 మైళ్ళ సమీపమందుండు పెద్దిపల్లి గ్రామ రైతులు గాంట్లరెడ్డి మునిరెడ్డిగారలు 1348 ఫసలీకిస్తును జమీందారు గారి ఏజెంటుకు చెల్లించి సైయూసి నెంబర్లుగల రశీదులను పొందిరి. గత జూన్ 12 తేదిన జమీందారుగారు కొందరిని వెంటబెట్టుకొని గ్రామమునకువచ్చి సైవారిద్దరి ఆస్తిని బలవంతముగ జప్తి చేసిరి. ఎగ్రెలుమాసములో సైయూసి నెంబర్ల ప్రకారం చెల్లించినకిస్తు క్రమమైనది కాదనియు, సర్వే నెంబర్ల ప్రకారము మాత్రమే కిస్తుచెల్లించవలయుననియు చెప్పిరి. గాంట్లరెడ్డి మునిరెడ్డిగారలు జప్తి అక్రమముగ జరిగింపబడినదని జమీందారుని, అతని ఏజంటును, పరివారమును ముద్దాయిలుగ కల్పి చిత్తూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటువారి కోర్టులో కేసు దాఖలుచేసిరి. జమీందారు చెప్పే సర్వే నెంబర్లు రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారిచే గాని, రివిన్యూ డిపార్టుమెంటు వారిచేగాని ఆమోదింపబడియుండలేదనియు, అందుచే జప్తి అక్రమమైనదనియు కంప్లైయింటునందు చెప్పబడెను.

జమీందారు డిఫెన్సునందు తాను జప్తిచేయుటకు పూర్వమే సర్వే నెంబర్లుగల పట్టాలను కంప్లైయినెంట్లకు జారీచేసియుండెననియు, ఏజంటు కివ్వబడిన అధికారమును అతిక్రమించి సైయూసి నెంబర్లుచేసి రశీదులిచ్చెననియు, జప్తిక్రమము, న్యాయమైనదనియు వాదించెను.

మేజస్ట్రేటు తీర్పు చెప్పుతూ, జమీందారుచే కొందరుచేయుబడిన పట్టాలు మరుసంవత్సరమునకు అమలులోనికి వచ్చుననియు, ఏజంటు జమీందారు ఉత్తర్వులను శిరసావహించెననియు, జప్తి చేయుటలో జమీందారుద్దేశముగ కన్న ఏజంటువారికి నెన్నటుచేయుబడని సర్వేనెంబర్లను రైతులుపై నిర్బంధముగ అంగీకరింపజేయుటకేయని తెల్పుచు రిచే త్రికించినాయని జవ్వాజి రాజా వెంకటపతినాయనవారికి రు 110 లు, అతని ఏజెంటుకు రు 75 లు, మరిఆరుగురికిచేరి మద్రాసు, ఎస్టేట్సు ఆక్టు 212 సెక్షను, ఇండియన్ పీనల్ కోడు 352, 447, 149 సెక్షనుల క్రింద జుల్మానా విధించిరి.

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

స్మాలు 139 of 1935

కంచెకోదండరామయ్య ... వాది.

ధూర్జటి సుబ్బారావు ... ప్రతివాది

ఈ నెంబరులో వాదిపేరటికి ప్రతివాది వ్రాసియిచ్చిన ప్రామిసరినోటు తాలూకు అసలు ఫాయిదాలు మొత్తం రు 58-10-0 లకు దావా చేసియున్నాడు. సదరు దావానోటీసు నిమిత్తం తే 23-8-35 దికి వాయిదా వేయుబడియున్నది గనుక సదరు వాయిదాకు నీవు హాజరయి తెల్పుకోవలెను. లేనియెడల నపరోక్షమందు తీర్మానింపబడునని రూఢిగా తెల్పుకోనేది.

యం. యస్. రాఘవన్
వాదివకీలు.

## రైతుభజనావళి


కవులకు గాయకులకు ఆచార్య రంగాగారి విజ్ఞప్తి

ఆంధ్రదేశమందు ప్రజ్వలించుచున్న రైతాంగ ఉద్యమముయొక్క భావపరంపరలకు రూపు రేఖలను భావప్రపంచమున కల్గించి, ప్రజలయందు ప్రచార మొనర్చుటకై రైతు భజనావళి, ప్రకటించుచున్నాము. ప్రథమ ముద్రణము 1911 1935 మే నెలాఖరుకు అయిపోయినది. రెండవ ముద్రణము (నూతన గీతాలతో) 1000 ప్రతులు క్రిందటి మూడు నెలలందు ఆంధ్రదేశాన ప్రచారమునకు పోయినవి. తిరిగి మూడవ ముద్రణము అవసరమైనది. కనుక ఆంధ్రదేశమందలి కవీశ్వరులు, గాయకులు, ప్రచారకులు, ప్రజాసేవాతత్పరులు కార్యకర్తలు స్వధర్మ నిర్వహణమునకై ప్రబోధించు గీతముల, పద్యముల వ్రాసి సెప్టెంబరు 1 తేదిలోగా ఈ క్రింది చిరునామాకు పంపించ ప్రార్థింతు. గొ॥ రంగనాయకులు, రామానీడు విద్యాలయం, నిడుబ్రోలు, గుంటూరుజిల్లా.

క్వెట్టాభూకంప సహాయనిధి

వైస్రాయిగారి క్వెట్టాభూకంప సహాయనిధి కిప్పటికి రు 33,00,012-13-7 లు వసూలు వచ్చెను.


## 1935 ఫోర్డు V. 8. కారులు, ట్రక్కులు.



నవీన పద్ధతులతో అమర్చబడి, తక్కువ ఖర్చుతో పరుగెత్తు ఫోర్డు V. 8. మోటారు కారులనుకొని లాభము పొందుడు.

పూర్తి వివరములకు నెల్లూరు ఏజెంట్లు,

ఏ. రాఘవయ్య అండ్ సన్స్,

ట్రంకు రోడ్డు, నెల్లూరు.

తేది ఎదురుచూడుడు !! తేది ఎదురుచూడుడు !!

త్వరలో తప్పక ప్రదర్శింపబడును.

# ది న్యూటాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

ముద్దులోలుకు క్రొత్త హాలులో

కలకత్తా అరోరా ఫిలిం కార్పొరేషన్ వారిచే తయారుచేయబడిన

తెనుగులో మాట్లాడే గొప్ప ఫిలిం

SATI-ANASUYA

# సతీ అనసూయ

త్వరలో ప్రదర్శింపబడును.

నీతిదాయకమగు కథ! కథకు కళలు తెచ్చిన నటులు!!



తుంగల చలపతిరావు

యస్. పి. లక్ష్మణస్వామి

యం. గోపాలరావు.

యస్. కృష్ణమాచారి.

మిస్. డి. కోటిరత్నం

డి. లీలాకుమారి.

డి. వెంకుబాయి.

రంగపుష్ప చిత్ర

మొదలగు పేరుపొందిన నటులు ఇందు పాల్గొనియున్నారు.

నేత్ర పర్వమొనర్చు చక్కని దృశ్యములు !

మృదుమధురమగు పాటలు ! కోకిల గానమును ధిక్కరించు గానము ! హాయిగొల్పుపాటలు ! అమృతబిందువులవంటి మాటలు !

టి. బాబురావు,
మేనేజరు.

యస్. అహమ్మద్ ఖాన్,
ప్రొప్రయిటరు.


Printer, Publisher, and Editor—N. Venkatrama Naidu - ZaminRyot Press, Gandhi Chowk, Nellore.